తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
బుధవారం
4 మార్చి 2026



## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికను

# విజయవంతం చేయాలి

- కలెక్టర్లు క్షేత్రస్థాయి పర్యటనలు తప్పనిసరి: సీఎం రేవంత్
- 99 రోజుల కార్యక్రమం మార్చి 6 నుంచి జూన్ 12 వరకు
- పనితీరు మదింపు.. జూన్‌లో మరో సమావేశం
- కొత్త ప్రజా ప్రతినిధులకు మార్చి 12న ప్రత్యేక శిక్షణ
- ప్రతి పథకం లబ్ధిదారులకు చేరాలి.. అనర్హులను గుర్తించాలి
- పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పర్యవేక్షణ.. జూన్ 12న పుస్తకాలు, యూనిఫాం



**హైదరాబాద్, మార్చి 3 (జనం సాక్షి):**
ప్రభుత్వం చేపట్టిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ప్రభుత్వ ఆలోచనలను, విధానాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లాల్సిన బాధ్యత కలెక్టర్లపైనే ఉందని, ప్రభుత్వానికి–ప్రజలకు మధ్య వారధిగా పని చేయాలని సూచించారు. మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజులపాటు నిర్వహించనున్న ఈ కార్యక్రమం నేపథ్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో జిల్లా కలెక్టర్లతో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు.

ఈ మూడు నెలలు ప్రతి కలెక్టర్ పనితీరుకు కొలమానమని, వారి సర్వీస్ కెరీర్‌కు పునాదిగా నిలుస్తాయని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కలెక్టర్లు నెలకు కనీసం 10 రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని, లేకపోతే ప్రజా సమస్యలు అర్థం కావని హెచ్చరించారు. కలెక్టర్ల పనితీరును ఎప్పటికప్పుడు మదింపు చేసి నివేదిక అందించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు. కొందరు కలెక్టర్ల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ "ఆషామాషీగా ఐఏఎస్ కాలేరు. ప్రజలకు ఉపయోగపడే పనులు చేసినప్పుడే ఆ ఉద్యోగానికి సార్థకత చేకూరుతుంది" అన్నారు.

కలెక్టర్ల పనితీరును ప్రభుత్వం నిశితంగా గమనిస్తుందని, మంచి పని చేస్తే అభినందిస్తుందని, వార్షిక నివేదికల ఆధారంగా బేరీజు వేస్తామని తెలిపారు. వచ్చే జూన్‌లో కలెక్టర్ల పనితీరుపై మరోసారి సమావేశం నిర్వహిస్తామన్నారు. గ్రామ సర్పంచులు, మున్సిపల్ ఛైర్మన్లు, మేయర్లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీల సమన్వయంతో 99 రోజుల ప్రణాళికను అమలు చేయాలని సూచించారు. కొత్తగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు మార్చి 12న జిల్లా కేంద్రాల్లో ఒకరోజు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించారు.

శాఖల వారీగా 10 వారాలపాటు అమలు చేసే ప్రత్యేక కార్యాచరణ అందరినీ ఆకట్టుకునేలా ఉండాలని, ప్రతి జిల్లాకు ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిని నోడల్ అధికారిగా నియమించాలని ఆదేశించారు. జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని తెలిపారు. గ్రామ, వార్డు సభల్లో నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రుణమాఫీ, ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్ లబ్ధిదారుల వివరాలు ప్రజలకు తెలియజేయాలని సూచించారు.

ప్రతి పథకం లబ్ధిదారుల ముఖ గుర్తింపు ప్రక్రియ చేపట్టాలని, అర్హులకు తప్పనిసరిగా లబ్ధి చేరేలా చూడాలని, అనర్హులు లబ్ధి పొందకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్రంలో 26 వేల ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని, ప్రతి పాఠశాలలో మధ్యాహ్న భోజన పర్యవేక్షణకు ఒక అధికారికి బాధ్యత ఇవ్వాలని సూచించారు. కలెక్టర్లు వారానికి ఒకసారైనా ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం చేయాలని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం తొలి రోజైన జూన్ 12న రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు అందేలా ముందస్తు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులను తరచుగా సందర్శించి సమస్యలు రాకముందే ముందస్తు చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యాన్ని సహించబోమన్నారు. మిల్లర్ల వద్ద నుంచి ధాన్యాన్ని తిరిగి రాబట్టాలని, ఇసుక మాఫియా, అక్రమ మైనింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఔట్‌సోర్సింగ్ నియామకాలలో అక్రమాలపై అప్రమత్తంగా ఉండాలని, పూర్తి స్థాయి ఆడిట్ నిర్వహించాలని సూచించారు. భూభారతి దరఖాస్తులను గడువులోగా పరిష్కరించి, ప్రధాన ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ వేగవంతం చేయాలని ఆదేశించారు. తెలంగాణ రైజింగ్ విజన్ అమలులో జిల్లా కలెక్టర్లు పూర్తి భాగస్వామ్యం కావాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.



## హాలిడే అని సెలవులో ఉన్న వైద్య సిబ్బంది

### ఆస్పత్రిని తనిఖీ చేసిన కమిషనర్

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి: (జనంసాక్షి) రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ కమ్యూనిటీ ప్రభుత్వ ఆసుపత్రిని వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్. అజయ్ కుమార్, తనిఖీ చేశారు రోగుల వార్డులలో ఉన్న వారిని వైద్యం ఎలా అందుతుందని అడిగి వివరాలు తెలుసుకున్నారు ఆసుపత్రి వార్డులతో పాటు పోస్టుమార్టం గదిని కూడా పరిశీలించారు వైద్య సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా ఎప్పటికప్పుడు వైద్య సేవలు అందించాలని సూచించారు అయితే ఆసుపత్రిని తనిఖీ చేస్తున్న సమయంలో ఒకే ఒక్క డ్యూటీ డాక్టర్ మాత్రమే డ్యూటీలో ఉన్నారు మిగతా డాక్టర్లు హాలిడే అని సెలవుల్లో ఉన్నారు మొత్తం 40 మంది వైద్య సిబ్బందికి డ్యూటీ డాక్టర్ తో కలిపి నలుగురు మాత్రమే వైద్య విధాన పరిషత్ కమిషనర్ తనిఖీ చేస్తున్న సమయంలో ఉండడం కోసం మెరుపు...

## ఆర్టీసీకి ఇచ్చిన హామీలను

# వెంటనే నెరవేర్చాలి

- సర్కార్ స్పందించ కుంటే 13న సమ్మె నోటీసు ఇస్తాం
- టిజిఎస్ ఆర్టిసి జేఏసీ

మెయిన్‌లో..

## ఉప్పల్‌కు రూ.13.30 కోట్ల నిధులు మంజూరు

- ఆధునిక కమ్యూనిటీ హాల్, సీసీ రోడ్లతో రూపురేఖలు మారనున్నాయి
- రేవంత్ రెడ్డి కృషి, మందుముల పరమేశ్వర్ రెడ్డి చొరవతో సాధ్యమైంది
- వర్షాకాల సమస్యలకు తెరపడుతుంది.. ఆదర్శ కాలనీ దిశగా అడుగులు



## చెరువులో పడి గురుకుల విద్యార్థి గల్లంతు

### రంగంలోకి ఎన్డీఆర్ఎఫ్ బృందాలు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి: (జనంసాక్షి) :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పరిధిలోని మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ వసతి గృహంలో చదువును కొనసాగిస్తున్న రాజు అనే విద్యార్థి ఫరూక్ నగర్ మండలం రాయికల్ శివారులో ఉన్న చెరువులోకి ఈత కొట్టడానికి వెళ్లి గల్లంతయ్యాడు గద్వాల జిల్లా ఐజ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన రాజు షాద్ నగర్ పరిధిలోని నేషనల్ హైవే పక్కనే ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ గురుకుల వసతి గృహంలో చదువును కొనసాగిస్తున్నాడు మంగళవారం నాడు హోలీ సందర్భంగా సెలవు ఉండడంతో నలుగురు విద్యార్థులతో కలిసి చెరువులో ఈత కొట్టడానికి వెళ్లిన రాజు తిరిగి బయటకు రాలేదు దీంతో పోలీసులు ఎన్డీఆర్ఎఫ్ బృందాలను రంగంలోకి దించి గాలింపు చర్యలు చేపట్టారు.

# హోలీ ఐక్యతకు ప్రతీక

### శ్రీలత శోభన్ రెడ్డి, శోభన్ రెడ్డి శుభాకాంక్షలు



**సికింద్రాబాద్, మార్చి 3 (జనంసాక్షి) :**
గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి నగర ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. హోలీ పర్వదినాన్ని పురస్కరించుకుని వారు విడుదల చేసిన ప్రకటనలో, రంగుల పండుగగా ప్రసిద్ధి చెందిన హోలీ పరస్పర సౌభ్రాతృత్వం, ఐక్యత, ఆనందానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఈ పండుగ మన మధ్య ఉన్న భేదాభిప్రాయాలను దూరం చేసి, ప్రేమాభిమానాలను పెంపొందించే సద్అవకాశమని అన్నారు. వివిధ మతాలు, భాషలు, సంప్రదాయాలతో కూడిన హైదరాబాద్ మహానగరంలో హోలీ వంటి పండుగలు సామరస్యానికి నిదర్శనమని తెలిపారు. నగర ప్రజలు పర్యావరణానికి హాని కలిగించని సహజ రంగులను ఉపయోగించి, నీటి వృథాను నివారిస్తూ, సురక్షితంగా మరియు ఆనందంగా పండుగను జరుపుకోవాలని సూచించారు. ప్రత్యేకంగా యువత శాంతి, క్రమశిక్షణను పాటిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని వారు ఆకాంక్షించారు. నగర అభివృద్ధి, సామాజిక సమగ్రత కోసం అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నగర ప్రజలందరికీ ఆరోగ్యం, ఐశ్వర్యం, సుఖశాంతులు కలగాలని శ్రీలత శోభన్ రెడ్డి, శోభన్ రెడ్డి ఆకాంక్షించారు.

## ఉప్పల్‌లో ఆయిల్ ట్యాంకర్ బోల్తా

## రహదారిపై వాహనదారులకు ప్రమాదం



**ఉప్పల్, (జనంసాక్షి):** ఉప్పల్ ఎక్స్ రోడ్ వద్ద అర్ధరాత్రి సమయంలో జనరేటర్లను తరలిస్తున్న ఆయిల్ ట్యాంకర్ అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంతో ట్యాంకర్‌లో ఉన్న నూనె భారీగా రహదారిపై కారడంతో ప్రధాన రహదారి మొత్తం జారుడు మార్గంగా మారింది. దీంతో అక్కడుగా ప్రయాణి స్తున్న పలువురు ద్విచక్ర వాహనదారులు జారి పడిన ఘటనలు చోటుచేసు కున్నాయి. అయితే అదృష్టవశాత్తు ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. కొంత మందికి స్వల్ప గాయాలు మాత్రమే అయినట్లు తెలిసింది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి తాత్కాలిక నిరోధక కట్టడాలు ఏర్పాటు చేసి వాహనదారులను అప్రమత్తం చేశారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని రాకపోకలను నియం త్రిస్తూ మరిన్ని ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టారు.రోడ్డుపై కారిన నూనెను తొలగించే పనులు చేపట్టి పరిస్థితిని సాధారణ స్థితికి తీసుకు వచ్చారు. ఈ ఘటనతో కొంతసేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. రాత్రివేళల్లో వాహన మరింత జాగ్రత్తగా ప్రయాణించాలని అధికారులు సూచించారు.

## నగరంలోని అంబర్‌పేట ప్రాంతంలో సంబరంగా హోలీ వేడుకలు



**అంబర్పేట్ మార్చి 03 (జనంసాక్షి):** నగరంలోని అంబర్‌పేట ప్రాంతంలో హోలీ పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే కాల నీలు, అపార్ట్‌మెంట్లు, వీధులు రంగుల సందడితో కళకళలాడాయి. చిన్నారు లు, యువత, మహిళలు ఉత్సాహంగా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు.పాటలు, నృత్యాలు, సంప్రదాయ వంటకాలతో వేడుకలు మరింత ఉత్సాహంగా సాగాయి. స్నేహితులు, బంధువులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ హర్షం వ్యక్తం చేశారు. కొన్ని కాలనీల్లో ప్రత్యేకంగా నీటి ట్యాంకర్లు ఏర్పాటు చేసి రంగుల ఆటను నిర్వహి ంచారు.అంబర్‌పేట ప్రాంతంలో ఎక్కడ చూసినా రంగుల హరివిల్లులా మారిన వీధులు పండుగ వాతావరణాన్ని తలపించాయి. చిన్నారులు పిచికా రీలతో రంగులు చల్లుకుంటూ సందడి చేశారు. మహిళలు, యువతులు సమూహాలుగా చేరి సంతోషాన్ని పంచుకున్నారు. శాంతిభద్రతల దృష్ట్యా అవ సరమైన జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక పెద్దలు సూచించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు పరస్పర సహకారంతో పండుగను ఆనందంగా నిర్వహించారు.మొత్తం మీద హైదరాబాద్ నగరంలోని అంబర్‌పేట ప్రాంతంలో హోలీ వేడుకలు ఉత్సాహభరితంగా, ఆనందంగా జరిగాయి. దారులు మరింత జాగ్రత్తగా ప్రయాణించాలని అధికారులు సూచించారు.

## ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు

**యాలాల ఎస్సై విఠల్ రెడ్డి**



**యాలాల మార్చి 3(జనంసాక్షి):** ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని యాలాల ఎస్సై విఠల్ రెడ్డి హెచ్చరించారు. మంగళవారం నమ్మదగిన సమాచారం మేరకు యాలాల మండలం బెన్నూర్ గ్రామ వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారనే సమాచారం మేరకు యాలాల పోలీసులు వెళ్లి చూడగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను ఆపి అనుమతులు ఉన్నాయా అని అడుగగా అనుమతులు లేవని తెలుపగా ట్రాక్టర్ నెంబర్ టీ. ఎస్. 34 టీ. ఏ. 2610,మరియు ట్రాలీ నెంబర్ టీ. ఎస్. 34 టీ. ఏ. 2609 నెంబర్ గల ట్రాక్టర్ ను యాలాల పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేయడం జరిగిందని యాలాల ఎస్సై విఠల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా అక్రమంగా అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్సై తెలిపారు.

## ప్రభుత్వానికి వ్యతిరేకంగా పాఠశాలలు నడుపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

### ఏబీవీపీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు కుర్వ మహిపాల్



**చేవెళ్ల,మార్చి 03 (జనంసాక్షి):** ప్రభుత్వానికి వ్యతిరేకంగా పాఠశాలలను నడిపిస్తూ పిల్లలను ఒత్తిడిగా గురి చేస్తున్నారని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహిపాల్ తెలిపారు ప్రభుత్వం ఆదివారం మరియు పండుగ రోజులలో సెలవులు ప్రకటిస్తే ఈ కార్పొరేటు విద్యావ్యవస్థలు మాత్రం విద్యార్థులను పూర్తిగా ఒత్తిడికి గురి చేస్తున్నారని అన్నారు. చేవెళ్ల పట్టణ కేంద్రంలో మంగళవారం రోజు హోలీ పండుగ సందర్భంగా అన్ని పాఠశాలలకు ప్రభుత్వ కార్యాలయాలకు సెలవులు ప్రకటిస్తే శ్రీ చైతన్య టెక్నో స్కూల్ మాత్రం ప్రభుత్వం తమకు చెప్పలేదంటూ ప్రభుత్వ వైఖరిని వ్యతిరేకిస్తూ వారు పాఠశాలలను నడిపిస్తున్నారు. వారిపై చర్యలు తీసుకోవాలని తెలియజేస్తూ పాఠశాలను బందు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కార్పొరేట్ విద్యా వ్యవస్థ పూర్తిగా విద్య వ్యవస్థని శాసిస్తుందని వారికి ప్రభుత్వాలన్నా ప్రభుత్వ అధికారులన్నా ఏమాత్రం చిత్తశుద్ధి లేదని దర్జాగా వారికి ఇష్టం వచ్చిన రీతిలో పాఠశాలలు నడుపుతూ విద్యార్థులను పూర్తిగా ఒత్తిడికి గురి చేయడం ఏంటని ఇది ఇలాగే కొనసాగితే విద్యార్థులు మానసికంగా ఒత్తిడికి గురయ్యే అవకాశం ఎంతగానో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి హారిక, అనిల్, హరికృష్ణ మల్లేష్, మందిర్, మహేష్ పాల్గొన్నారు.

## హోలీ సంబురాలలో చిన్నారులు, యువత జోష్ అదిరిందయ్యా



**బొంరాస్ పేట, మార్చి 3 (జనంసాక్షి):** మండల పరిధిలో హోలీ పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం రాత్రి ప్రధాన వీధుల్లో కామ దహన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.అనంతరం మంగళవారం ఉదయం చిన్నారులు, యువకులు, పెద్దలు తేడా లేకుండా అందరూ హోలీ సంబురాలలో మునిగిపోయారు.అనంతరం ఒకరికొకరు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకొని రంగులు చల్లుకున్నారు.

## ఆధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా సమాజంలో ఐక్యత, సేవాభావం

**పాశం కుమార్ యాదవ్**

**రాజేంద్రనగర్, (జనంసాక్షి):** ఆధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా సమాజంలో ఐక్యత, సేవాభావం మరింత బలపడుతాయని హైదర్ షాకోట్ దసరా ఉత్సవ కమిటీ చైర్మన్ పాశం కుమార్ యాదవ్ తెలిపారు. ఫాల్గుణ మాసం పూర్ణిమ సందర్భంగా కర్ణాటక రాష్ట్రంలోని గణ్గాపూర్‌లోని శ్రీ దత్తాత్రేయ స్వామిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా ఆయన ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిం చగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తులకు సక్రమంగా ప్రసాదం అందేలా ఆయన సన్నిహితులు సమగ్ర ఏర్పాట్లు చేయడం తో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి, శివ సతీష్, పాల్గొన్నారు.



## కంటి శిబిరం లబ్ధిదారులను పరామర్శించిన నిరుడు శేఖర్ ముదిరాజ్



**రాజేంద్రనగర్, మార్చి 3 (జనంసాక్షి):** కిస్మత్‌పూర్ 122వ డివిజన్‌లో యోగక్షేమం వహామ్యహం ఛారిటీ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం ద్వారా కాటరాక్ట్ ఆపరేషన్ చేయించుకున్న 14 మంది లబ్ధిదారులను కిస్మత్‌పూర్ మాజీ ఉపసర్పంచ్, రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు నిరుడు శేఖర్ ముదిరాజ్ పరామర్శించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ఫౌండర్ కృష్ణమూర్తితో కలిసి సాధురం కంటి ఆసు పత్రిను సందర్శించి, శస్త్రచికిత్స అనంతరం లబ్ధిదారుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. వైద్యులతో మాట్లాడి అందిస్తున్న చికిత్సలు, సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకుని, ఆరోగ్యం మెరుగుపడిన వారిని డిశ్చార్జ్ చేయించారు. శేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడినకి మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ట్రస్ట్ తరచూ ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తోందన్నారు. కంటి సమస్యలతో బాధప డుతున్న వారికి ఉచిత పరీక్షలు, కాటరాక్ట్ ఆపరేషన్లు నిర్వహించడం ద్వారా అనేక మందికి చూపు పునరుద్ధరించడంలో సహకరిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృ తంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. ట్రస్ట్ సేవలను అభినందిస్తూ, ఉచిత ఆపరే షన్లు నిర్వహించిన ఆసుపత్రి సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## మోత్కూర్‌లో ఘనంగా హోళీ పండుగ



**దోమ మార్చ్ 03 (జనంసాక్షి):** వసంతానికి స్వాగతం పలుకు వచ్చిన ఈ హోలీ మీ జీవితంలో మరిన్ని రంగులు అద్దాలని ప్రతి ఒక్కరు ఆనందోత్సహాల మధ్య రంగుల పండుగ సంబరాలను జరుపుకోవాలని కోరుకుంటూ ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు.ఈ కార్యక్రమ ంలో మోత్కూర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వానికి మారుపేరు ప్రవీణ్ కుమార్

### గర్భిణికి రక్తదానం చేసిన ప్రవీణ్ కుమార్



**తాండూరు (జనంసాక్షి):** అత్యవసర పరిస్థితుల్లో గర్భిణికి రక్తదానం చేసి తన మానవత్వాన్ని ప్రవీణ్ కుమార్ చాటుకున్నారు. వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం ఐనెల్లి గ్రామనికి చెందిన మాసని వీరమాణి భర్త యోహాన్ రెండవ ప్రసవం కోసం తాండూర్ పట్టణంలోని జేబి ప్రైవేటు ఆసుపత్రిలో వీరమణి అనే గర్భిణికి బి-పాజిటివ్ రక్తం అత్యవసరంగా అవసరమని వైద్యులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న అంతారం గ్రామానికి చెందిన ప్రవీణ్ కుమార్ మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి ఇద్దరి ప్రాణాలను కాపాడారు. విషయం తెలుసుకున్న మేనమామ మ్యాతరి చందు రక్తదానం చేసిన రాజు పటేల్ కు కృతజ్ఞతలు తెలిపారు. మ్యాతారి ప్రవీణ్ కుమార్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాలుగో వార్డ్ నెంబర్ అంతారం గ్రామ యువకుడు కోస్గి హనుమంతు వీరమని అనే మహిళకు డెలివరీ కోసం తాండూరు పట్టణంలో జేబీ హాస్పిటల్ లో అడ్మిషన్ అయ్యారు. డెలివరీ కోసం వచ్చిన మహిళకు రక్త కణాలు తక్కువ ఉండడం వలన బ్లడ్ బి పాజిటివ్ బ్లడ్ కోసం అంతారం గ్రామానికి చెందిన వార్డ్ నెంబర్ ప్రవీణ్ కుమార్ మానవత్వం చాటుకున్నారు. దీంతో కుటుంబ సభ్యులు కృతజ్ఞతాభినందనలు తెలిపారు.

# లక్ష్మి విహార్ కాలనీలో వైభవంగా హోళికా దహనం





**శేరిలింగంపల్లి, మార్చి 03 (జనంసాక్షి) :** ప్రతి ఏటా ఫాల్గుణ మాస పౌర్ణమి రోజును పురస్కరించుకొని హైందవ సంస్కృతి ప్రకారం నిర్వహించే హోళికా దహన పరిక్రియ ను శేరిలింగంపల్లి నియోజకవర్గం లక్ష్మి విహార్ కాలనీలోని ఆధ్యాత్మిక కళామంటపం ప్రాంగణంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. కాలనీ అసోసియేషన్ అద్వర్యంలో సోమవారం రాత్రి నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎండు కొబ్బరి, హారతి కర్పూరం, ఆవునెయ్యితోపాటు రకరకాల మిఠాయిలను హోళి కామాతకు సమర్పించి అనంతరం కాలనీ అద్యక్షులు రవీంద్ర ప్రసాద్ దూబే చేతుల మీదుగా హోళికా దహన ప్రక్రియన విజయవంతంగా పూర్తి చేశారు. అనంతరం లక్ష్మి విహార్ కాలనీవాసులు సంప్రదాయప్రకారం ప్రకృతి సిద్ధమైన గులాల్ మరియు పొడి రంగులు చల్లుకొని ఉత్సాహ భరితాంగ మిఠాయిలు పంచుకుంటూ హోళీ పండుగను పండుగను జరుపుకున్నారు. ప్రతి సంవత్సరము జరుపుకున్న విధంగానే ఈ సంవత్సరముకూడా హోళి పండుగను నీటి వృధా లేకుండా, సులువుగా కార్యక్రమం జరిగిపోయేలా ప్రకృతి సిద్ధమైన పొడి రంగులతో హోళి పండు గను జరుపుకోవాలని కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో అందరూ నిశ్చయించుకొని పండుగను ఘనంగా జరుపుకోవడం గమనార్హం. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కె.రఘువీర్, కోశాధికారి ఎస్.డి. నర్సింహారావు, కార్యదర్శులు కరుణాకర్ జి, కమిటీ సభ్యులు , కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌పై విమర్శలు చేస్తే ఖబర్దార్

### మద్దెల ప్రేమ్ గౌడ్‌కు పూలపల్లి రాజేందర్ రెడ్డి హెచ్చరిక



**రాజేంద్రనగర్, (జనంసాక్షి):** రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మద్దెల ప్రేమ్ గౌడ్‌పై మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల కేటీఆర్ పాదయాత్ర సందర్భంగా ఎమ్మెల్యే పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ప్రేమ్ గౌడ్ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నాలుగు సార్లు వరుసగా ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిచిన ప్రజానాయకుడు ప్రకాష్ గౌడ్ అని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. చిన్న కార్యకర్త నుండి పెద్ద నాయకుల వరకు ఎవరు అర్ధరాత్రి ఇంటి గడప తట్టినా స్పందించి సమస్యలు పరిష్కరించే వ్యక్తి ఎమ్మెల్యే అని అన్నారు. ప్రజల సమస్యల పట్ల ఆయనకు ఉన్న నిబద్ధత వల్లే ప్రజలు వరుస విజయాలు అందించారని స్పష్టం చేశారు. మూసీ ప్రక్షాళన విషయంలో బాధితులకు మెరుగైన నష్టపరిహారం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వంపై నిరంతరం పోరాటం చేస్తున్న వ్యక్తి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అని తెలిపారు. అలాంటి నాయకుడిపై వ్యక్తిగత దూషణలు చేయడం సరికాదని హెచ్చరి ంచారు. గతంలో ఎమ్మెల్యే మద్దతుతోనే ప్రేమ్ గౌడ్ రాజకీయంగా ఎదిగారని, ఎంపీటీసీగా, కార్పొరేటర్‌గా గెలవడంలో ఎమ్మెల్యే పాత్రను మర్చిపోవద్దని సూచించారు. అవసరమైనప్పుడు అండ తీసుకుని, ఇప్పుడు పార్టీ మారిన తర్వాత విమర్శలు చేయడం తగదన్నారు. వెంటనే ఎమ్మెల్యేకు క్షమాపణ చెప్పాలని, లేని పక్షంలో తీవ్ర రాజకీయ పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని రాజేందర్ రెడ్డి హెచ్చరించారు. రాజకీయంగా ఎదగాలంటే ప్రజలకు సేవ చేసి గుర్తింపు సంపాదించుకోవాలని, స్థాయికి మించిన విమర్శలు మానుకోవాలని సూచించారు.

## మీర్పేట్ హెచ్ బి కాలనీ రాజస్థాని మార్వాడి సంఘు ఆధ్వర్యంలో కాముడి దహన కార్యక్రమం పాల్గొన్న మాజీ కార్పొరేటర్, ఎస్ఐ



**కాప్రా మార్చి 3 (జనంసాక్షి) :** హోలీ పండుగ సందర్భంగా మీర్పేట్ హెచ్ బి కాలనీ రాజస్థాని మార్వాడి సంఘ ఆధ్వర్యంలో కాముడి దహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ తాజామాజీ కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, ఎస్ ఐ విజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాజా మాజీ కార్పొరేటర్ ప్రభుదాస్ మాట్లాడుతూ అంతర్గత కామం, అహంకారం, చెడు ఆలోచనలను దహనం చేసి, ప్రతి ఒక్కరి జీవితంలో మంచిని పెంపొందించే సంకేతంగా, పాత కట్టెలు, పిడుకలతో పెద్ద మంట పెట్టి ఈ కాముడి దహనం కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో మార్వాడీ సంఘం అధ్యక్షుడు కైలాష్ శర్మ, మార్వాడీ నాయకులు నరేష్ సాంక్ల, పవన్ కుమార్ శర్మ, బాబులాల్ జీ, స సిర్వీ, దుర్గా రామ్, వినోద్ జైన్, బైరొ సింగ్, నారాయణ లాల్, హంబాడ్, నేమిచంద్ కచ్చావ, సోహన్ లాల్ సిర్వీ, దినేష్ టాంక్, నరేష్ ఖండెల్వాల్, చోగారం సిర్వీ, అనిల్ జైన్, ప్రకాష్ చౌదరి, ఓం ప్రకాష్ చౌదరి, పురుషోత్తం తివారి, సునీల్ జీ అశోక్, అనిల్ గుప్తా, దేవేందర్ కుమార్, శేఖర్ గౌడ్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ మాదిగలకు సిటు కేటాయించాలి

### ఎమ్మార్పియస్ యాలాల మండల అధ్యక్షుడు మేట్లి సూర్య ప్రకాష్



**తాండూరు మార్చి 3(జనంసాక్షి):** తెలంగాణలో ఉన్నటువంటి 17 లోక్ సభ స్థానాల్లో గతంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఒక్క సీట్ అంటే ఒక్క సీటు కూడా మాదిగలకు కేటాయించలేదని ఎమ్మార్పియస్ యాలాల మండల అధ్యక్షుడు మేట్లి సూర్య ప్రకాష్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఓ ప్రక టనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్పియస్ యాలాల మండల అధ్యక్షుడు మేట్లి సూర్య ప్రకాష్ మాట్లాడుతూ కనీసం ఏప్రిల్ లో ఖాళీ అవుతు న్నటువంటి రాజ్యసభలోనైనా ఒక్క సీటు కచ్చితంగా మాదిగలకు ఇవ్వాలని కోరారు.మాదిగల అస్తిత్వం మాదిగల గొంతును రాజ్యసభలో వినిపించేం దుకు కాంగ్రెస్ అగ్ర నాయకత్వం సోనియా గాంధీ రాహుల్ గాంధీ మల్లికా ర్జున ఖర్గే రేవంత్ రెడ్డి మహేష్ కుమార్ గౌడ్ చొరవ తీసుకోవాలని తెలం గాణలో అత్యధిక జనాభా కలిగినటువంటి మాదిగలు 12 శాతం ఉన్నారు. కానీ 12 శాతం ఉన్నటువంటి మాదిగల తరఫున దేశం లో గొంతు ఎత్తడా నికి కనీసం ఒక్క మాదిగ లేకపోవడం చాలా బాధాకరమన్నారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత ముఖ్యమంత్రి చేస్తామని ఎలా మోసం చేసాడో మీరు కూడా అలా చేయొద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలుమా ర్లు నేను మాదిగల ఓట్ల వల్లనే మందకృష్ణ మాదిగరి దగ్గర శిష్యరికం చేసిన వారి దగ్గర ఉన్న నాయకులు నాకోసం కష్టపడి పనిచేస్తే జెడ్పిటిసి స్థాయి నుంచి ఎంపీ ఎమ్మెల్సీ ముఖ్యమంత్రి వరకు అయ్యానని చెప్పిన రేవంత్ రెడ్డి కనీసం అలాంటి మాదిగలకు న్యాయం చేసి కృతజ్ఞత నిలుపు కోవాలని మం డల అధ్యక్షుడు మెట్లి సూర్యప్రకాష్ మాదిగ కోరారు.రాజ్యసభ సీటు మాదిగ కేటాయించకపోతే జరిగేటువంటి పరిణామలకు బాధ్యత వహించాలని కాంగ్రెస్ పార్టీ మాదిగల ఆగ్రహానికి గురికాక తప్పదని అయన హెచ్చరించారు.

## యాచారం మండల వ్యాప్తంగా ఘనంగా హోలీ సంబరాలు



**యాచారం, మార్చి 03 (జనంసాక్షి):** మండల వ్యాప్తంగా గ్రామాల్లో హోలీ సంబరాలు అంబరాన్ని అంటాయి. హోలీ వేడుకలు కామ దహనంతో ప్రారంభమయ్యాయి. గ్రామాల్లో ప్రధాన కూడళ్లలోనూ యువత పెద్దలు పిల్లలు హోలీ సందడి చేశారు. ఉదయం నుంచి గ్రామాల్లో పోలీస్ సందడి మొదలయ్యింది. చిన్న పెద్ద తేడా లేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని హోలీ వేడుకల్ని జరుపుకున్నారు. డీజే పాటలతో, బాండ్ వాయిద్యాలతో నృత్యాలు చేస్తూ రంగుల పండుగను రంగుల మయం చేశారు. సహజ సిద్ధమైన రంగులను వాడుతూ రసాయనిక రంగులకు ప్రాధాన్యత ఇవ్వకుండా కృత్రిమమైన రంగులతో హోలీ వేడుకలు జరుపుకున్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకోవడం ద్వారా హోలీ పండుగకు మరింత ప్రాధాన్యత ఇచ్చారు. పండుగలు కేవలం సంబరాలు మాత్రమే కాదని సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింబంగా నిలుస్తాయి. సహజమైన రంగుల్ని వాడడం ద్వారా ప్రకృతిని సంరక్షించుకోవాలన్నా సందేశాలను ఇచ్చారు. గ్రామాల్లో మహిళలు హోలీ హోలీల హోలీచెమ్మకేలీల హోలీ అంటూ జానపదులు పాడుతూ ఆకట్టుకున్నారు. ముందు తరాలకు పండగ సంస్కృతి సంప్రదాయాలను అందించేలా పండగ పరామర్శాన్ని వివరించేలా పండగను జరుపుకున్నారు.

## శుభ సందర్భంలో మొక్కను నాటాలి...

### అవేర్ సంస్థ చైర్మన్ మాధవన్ జీ

**మహేశ్వరం, మార్చి 3 (జనంసాక్షి):** మహేశ్వరం మండలంలోని అవేర్ లో అవేర్ మేనేజింగ్ డైరెక్టర్ తరుణ్ తనయుడు రాజా 4వ పుట్టిన రోజు వేడుకలను సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు.అవేర్ సంస్థ చైర్మన్ మాధవన్ జీ రాజాకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అవేర్ సంస్థ చైర్మన్ మాధవన్ జీ మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ తమ పెళ్లి రోజు,పుట్టిన రోజు శుభ సందర్భంలో ఒక్క మొక్కను నాటాలన్నారు.ఈ వేడుకల్లో అవేర్ సంస్థ ప్రతినిధులు,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.





సీఎం రేవంత్ రెడ్డి నీ రంగులద్ది హోలీ శుభాకాంక్షలు తెలిపిన ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మంద మల్ల పరమేశ్వర్ రెడ్డి

## హోలీ బంజారా దుండ్ పండుగ సంబరాలు

### గిరిజన వేషాధారణలో ఆకట్టుకున్న మహిళలు

**బొంరాస్ పేట, మార్చి 3 (జనంసాక్షి):** మండల పరిధిలోని బొట్లవానితండాలో హోలీ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక గిరిజన బంజారా సాంప్రదాయం ప్రకారం హోలీ బంజారా పండుగ అనగా బంజారాలో దుండ్ అని అర్థం.పెళ్లి కాని యువకులు హోలీ సంబురాలలో ఆడి పాడారు.ప్రతి 10,15 సంవత్స రాలకు ఒకసారి పెద్ద ఎత్తున జరుపుకోవాలని ఆనవాయితీగా వస్తుందని, గిరిజన సంప్రదాయంలో భాగంగా చిన్న,పెద్ద తేడా లేకుండా నృత్యాలు చేస్తూ,కేరింతలతో సంబరాలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాలు నాయక్,ఉప సర్పంచ్ రవి నాయక్, తండాకు చెందిన యువకులు నెహ్రూ నాయక్,రవి నాయక్, శంకర్ నాయక్,దేశ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

